50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. B. M1.'18.

ఏడ్రిప్రతి 50 పైసలు

శుక్రవారం 7-12-1979

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 48

శ్రీ వెంకటేశ్వర
ఫోటోస్టాట్
కాపీయింగ్ సెంటర్
ట్రోనుహాల్‌పేట - నెల్లూరు-2
జెరాక్స్ ఫోటో స్టాట్
డూప్లికేటింగ్
సైజ్ : తెలుగు, ఇంగ్లీషు
ఫోన్ నెం : 2139
అన్నిరకములైన డాక్యుమెంట్లు, మార్కులిస్టులు, లైసెన్సులు మొదలగునవి కాపీలు తీసి ఇవ్వబడును.

అన్నిరకముల ఇనుపసామానులు, కమ్ములు, బండిపట్టాలు, ఆంగిల్లు మరియు బీలలు, పైపులు, హాండ్ పంపులు, పారలు, పలుగులు వగైరాలు విక్రయించబడును.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(బందరురోడ్డు - సినిమా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017

# నెల్లూరు, ఒంగోలు ముక్కోణపుపోటీలే!

## నెల్లూరు అభ్యర్థి కామాక్షయ్య- ఒంగోలు లోక్‌దళ్‌కు ఎవరు?

నెల్లూరు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి డి. కామాక్షయ్యగారేనని కాంగ్రెస్ వర్గాలు అంతారే ప్రకటించారు. నామినేషన్లకు ఇంకా మూడు రోజులు గడువున్నా, ఇందులో మార్పు వుంటుందని అనుకోము. అందువల్ల ఈ విషయంలో ఊహాగానాలకు చోటులేదు.

పార్టీల అభ్యర్థిత్వాలకు, ప్రజాభిప్రాయానికి ఎవ్వరూ సంబంధం వుండదు. ప్రజాభిప్రాయాన్నిబట్టి అభ్యర్థులను నిర్ణయించడమనేది ఏనాడూలేదు. కొలిరోజుల్లో సేవా త్యాగాలు కొంతవరకు పరిగణనకు తీసు



కామాక్షయ్య

కునేవారు. అప్పుడు అవి అభ్యర్థిత్వానికి అనర్హతలుగా మారాయి. వర్గం, కులం, ధనం - ఇవైరారే అర్హతలు. రిజర్వుడు సీట్లకు సంబంధించి కులం, ధనం ప్రశ్నలు కూడాలేదు. వర్గం వుంటుందనే ప్రధానం. కామాక్షయ్య అభ్యర్థిత్వానికి సంబంధించి ఇవేమీ లెక్కకు రాలేదు. వర్గబలమే ప్రాధాన్యం వహించివుంటే, కామాక్షయ్యకు సీటు రావడానికిలేదు: ఆయన ఆనం సంజీవరెడ్డిగారి అనుచరుడు; సంజీవరెడ్డి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, జిల్లా మంత్రి జనార్దనరెడ్డి వ్యతిరేకవర్గీయుడు. అభ్యర్థుల





ఒంగోలు అభ్యర్థులు

పులి వెంకటరెడ్డి (ఇం. కాం) ఆనం చక్రపాణిరెడ్డి (జనతా)

నిర్ణయంలో వర్గమే ప్రాధాన్యం వహించి వుండే కామాక్షయ్య అభ్యర్థి అయివుండేవారు కాదు. ఢిల్లీ వర్తమానాన్ని బట్టి అభ్యర్థుల నిర్ణయం ఒకే ఒక సూత్రం ఆధారంగా జరిగిన దంటున్నారు. పాత వారందరికీ తిరిగా అభ్యర్థిత్వాన్నివ్వరాదనేది ఆ సూత్రం. ఇందిరా గాంధీ ఈ సూత్రాన్ని ఎవ్వరి విషయంలోను సడలించలేదని, అందువల్లనే కామాక్షయ్య అభ్యర్థి కాగలిగాడని ఢిల్లీ వర్గాల మాట.

—కొరవ 7వ పేజీలో

శ్రీ లక్ష్మీనృసింహాయనమః

## ఆహ్వానము

పవిత్ర క్షేత్రమైన వేదగిరిపై తే 14-12-79 ది నుంచి 40 రోజులు జరుగు మహత్తర కార్యము

శ్రీ లక్ష్మీనృసింహస్వామివారికి కోటితులసిపూజ, శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి
కోటి కుంకుమ పూజా మహాయజ్ఞము

—ప్రతిరోజు కోటిపూజా కార్యక్రమము—

ఉదయం 4 గంటలకు సుప్రభాతసేవ

ఉదయం 5-00 గంటలకు శ్రీ స్వామివారి అభిషేకము (గంగాది సప్తజీవనదీతీర్థములు, గోక్షీర, పంచామృత, చందనాది, సుగంధద్రవ్యాభిషేకము

6-00 గంటలకు శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి (గంగాది సప్త జీవనదీతీర్థములు, గోక్షీర, పంచామృత, చందనాది, సుగంధ ద్రవ్యాభిషేకము

7-00 గంటలనుండి శ్రీ లక్ష్మీనృసింహస్వామివారికి కోటి తులసీపూజా ప్రారంభము. అదేసమయమున ప్రత్యేక ఋత్విజులచే గణపతి, నవగ్రహ, గరుడ, ఆంజనేయ, శ్రీ లక్ష్మీనృసింహ మహామంత్ర అనుష్ఠానములున్నూ, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకమున్నూ, సూర్యనమస్కారములు

7-30 గంటలకు విష్ణుసహస్రనామ మంత్ర దశాంశ హోమము, మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాదములు, ఉభయదాతలకు ఆశీర్వచనము

12-30 గంటలకు శ్రీ స్వామివారికి ప్రత్యేకపూజలు, 3 గంటలకు శ్రీ స్వామివారి సర్వదర్శనము, 3 గంటలకు పంచాశత్ ఋత్విజులచే శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారికి కోటి కుంకుమార్చన దశాంశమంత్ర జపహోమము, 8 గంటలకు మహాభోగము, నీరాజనము, మంత్రపుష్పము తీర్థప్రసాదములు ఉభయదాతలకు ఆశీర్వచనము,

—14 తేదినుండి 31 తేదివరకు పూజామహాయజ్ఞ ఉభయదాతల నామములు—

తే 14-12-79 ది శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిగారు, సోదరులు, తే 15-12-79 ది శ్రీ పి. వేణుగోపాల్ (పారెన్సు ఆఫీసు గారి నిర్మాత) తే 16-12-79 ది శ్రీ మాదాల బాలతిమ్మయ్యగారు, వారి మిత్రబృందము, తే 17-12-79 ది శ్రీ వేపూరు సుబ్బరామిరెడ్డిగారు, తే 18-12-79 ది శ్రీ యక్కల్లి గోపాలరెడ్డిగారు, వారి బంధుమిత్రులు, తే 19-12-79 ది శ్రీ పాటెర్ల శ్రీరాములరెడ్డిగారు, తే 20-12-79 ది శ్రీ చిల్లకూరు మస్తాన్‌రెడ్డిగారు, కుమారులు, తే 21-12-79 ది శ్రీ గ్రోసు గోపాలయ్యగారు, వీరిశెట్టి హజరత్తయ్యగారు, తే 22-12-79 ది శ్రీ గుండ్రా వెంకటకృష్ణారెడ్డిగారు, రాజమ్మగారు, తే 23-12-79 ది శ్రీ వాకాటి కన్నయ్యశెట్టిగారు, వారి బంధుమిత్రులు, తే 24-12-79 ది శ్రీ గట్టుపల్లి సుబ్రహ్మణ్యంగారు, మిత్రులు, తే 25-12-79 ది కె. వి. ఆర్. బ్రదర్స్, తే 26-12-79 ది శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు, యం. యల్. సి., తే 27-12-79 ది శ్రీ గంగిశెట్టి అనసూయమ్మగారు, తే 28-12-79 ది శ్రీ దొడ్ల చెంచురెడ్డిగారు, తే 29-12-79 ది శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు, యం యల్ ఏ., తే 30-12-79 ది కొమ్మూరి వెంకటనరసయ్యగారు, మిత్రులు, తే 31-12-79 ది పులగం మస్తానరెడ్డిగారు, మిత్రులు.

ఆంధ్ర ప్రాంతములో తొలిసారిగా జరుగు ఈ మహాదైవకార్యమునకు భక్తులు మిగతాతిథులయందు ఉభయదాతలుగా కావలసినదిగా కోరుచున్నాము. ప్రతిదినము జరుగు పూజ హోమ తళియారాధనలకు ధాన్యాది వస్తుసామగ్రిని, పవిత్రతకముగా నొసంగవచ్చును శ్రీదేవి, విష్ణు పాదములకు లగు ఖర్చులు నాతెదు యెరుగునా భరించవచ్చును యీ మహాకార్యమునకు అమితాధిక ధనవ్యయమగును. కాన భక్తులెల్లరు పై కార్యసరణి ననుసరించి శక్తివంచనలేక, ధనసహాయముచేసి, శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి, శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి అనుగ్రహపాత్రులగుదురని ఆశించుచున్నాము.

—జిల్లా కోటిపూజల కమిటీ

నెల్లూరుజిల్లాలో సహకార వ్యవసాయ క్షేత్రాలు-5

# ఎనిమిది ట్రాక్టర్లు ఏమైపోయాయి?

నెల్లూరు జిల్లాలోని సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రాలకు సంబంధించి ప్రభుత్వం అందజేసిన సమాచారం సమగ్రగాను, విస్పష్టంగాను లేదు. అందువల్ల మేము యిస్తున్న లెక్కా-పక్కల్లో కూడా కొన్ని తలినీళ్ళు వచ్చాయి. జిల్లాలోని సహకార వ్యవసాయ సంఘాలసంఖ్య 842 అనితొలుత అన్నాము. అటుతర్వాత ప్రభుత్వం విడుదల చేసిన వివరాలనుబట్టి అవి 887 గా సవరించాము.

కానీ ఇవ్వుడా వివరాలను కూడా సవరించుకోవలసి వస్తూం°, మొన్న 29 తేది జరిగిన జి. వ. సంఘా సంపు సమావేశంలో అధికారులందజేసిన సమాచారాన్ని బట్టి. జిల్లాలోని సహకార వ్యవసాయ సంఘాల సంఖ్య 896; సభ్యుల సంఖ్య 82 830.

ఈ 896 సంఘాలకు దఖలు పరచిన భూమి 1,30,021 ఎకరాలా 64 సెంట్లు అందులో 71,909 ఎకరాలా 37 సెంట్లు మరమ్మత్తు చేయడానికి ప్రభుత్వం మంజూరు చేయగా, ఇప్పటిదాకా 65,628 ఎకరాలా 60 సెంట్లు మాత్రం మరమ్మత్తు చేశారు. ఈ భూమిలో 16,441 ఎకరాలా 46 సెంట్లు వ్యవసాయానికి లాయకీ కాదట. పోతే, ఇక 86 368 ఎకరాలా 8 సెంట్లు మాత్రం ఇప్పటిదాకా సాగులోకి తెచ్చారు.

బావులు, ఫిల్టర్ పాయింట్లు మొత్తం 2255 మంజూరైతే, అప్పటికి త్రవ్వించినవి 1600 అట, 1971 అయిలింజన్లు ఎలక్ట్రిక్ మోటార్లు బిగించారట

తొలుత ప్రభుత్వం అందజేసిన సమాచారం ప్రకారం ఈ సహకార క్షేత్రాల పెట్టుబడి 4 కోట్లమించింది; కానీ ఇప్పుడు వేరే అంకెలిస్తున్నారు. మొత్తం పెట్టుబడి 3 కోట్లా 94 లక్షలా 14 వేలా 402 రూపాయలట. అందులో ఇప్పటిదాకా ఖర్చుఅయింది 2 కోట్లా 69 లక్షలా 50 వేలా755 రూపాయలట.

—కొరవ 8వ పేజీలో

## రాయండి!

జిల్లాలోని సహకార సంయుక్త వ్యవసాయ క్షేత్రాలనుగూర్చి మేము రాయదంకాదు; మీరు రాయాలి. మీమీప్రాంతాల్లో వున్న క్షేత్రాల బాగోగులనుగూర్చి. వాటి ప్రస్తుత స్థితివిగూర్చి, వాటివల్ల హరిజన గిరిజనాది సభ్యుల ఎంతవరకు బాగుపడింది, ఆయా ప్రాంతాల్లో వాటి పనివిధానం వగైరా విషయాలను గూర్చి సమగ్రంగా రాయండి, ప్రచురిస్తాము అతిశయోక్తులవద్దు; వాస్తవాలను రాయండి. యథార్థం తెలుసుకొని రాయండి. బాగుంటే బాగున్నాయని, బాగలేకుంటే బాగలేవనిరాస్తూ, పూర్తివివరాలు అందచేయండి —సం॥ జై.






# కొత్త తాలూకాల తుది స్వరూపం

నెల్లూరు జిల్లాలో కొత్తగా ఏర్పాటైన ఆరు తాలూకాలకు 1 వతేది ప్రారంభోత్సవాలు జరిగిపోయాయి. ఏదో ఒక తాత్కాలిక గృహవసతి నేర్పరచుకుని కార్యాలయాలు ప్రారంభించేశారు ప్రస్తుతానికిపాత తాసిల్దార్లే ఇన్‌చార్జిగా వుంటారు. ప్రారంభోత్సవాలన్నీ నిరాడంబరంగానే జరిగాయి. ఉత్సవాలకు ఊరేగింపులకు అలవాటుపడి-దిగాల్టి వాకాడులో మాత్రం కొత్త తాలూకాప్రారంభోత్సవం ఉత్సాహంతో, మేళతాళాలు, చిందులు తప్పెట్లతో కోలాహలంగా జరుపుకున్నారు.

అభ్యంతరాలు, సూచనల గడువు ముగిసిన తర్వాత, కొత్త తాలూకాలకు ప్రభుత్వం యిచ్చిన తుది స్వరూపం ఇది. అందులో తొలుత గెజిట్‌లో ప్రకటించిన వాటిలో కొద్దిమార్పులు చేర్పులు జరిగాయి.

### ఇందుకూరుపేట

ఇందుకూరుపేట తాలూకాలో మార్పులేమీ లేవు గెజిట్‌లో ప్రకటించినట్లే ఏర్పాటు చేశారు, అవి. నెల్లూరు రూరల్ ఫిర్కా, ఇందుకూరుపేట ఫిర్కా పేడూరు ఫిర్కా, ముత్తుకూరు ఫిర్కాలోని పిడతపోలూరు, శివరామపురం, మామిడిపూడి, ఆమంచర్లపాడు, పల్లూరు అంద్రిగపల్లూరు, బ్రహ్మదేవం గ్రామాలు

### బుచ్చి

ఇందులో కూడా మార్పులేదు దగ్దర్తి ఫిర్కా, అల్లూరు ఫిర్కా, బుచ్చిరెడ్డిపాళెం ఫిర్కాలోని జొన్నవాడ కురిమెర్ల, ఎలమంచిపాడు, మునులపూడి, తిరువీధిపాడు, పెన్నేపల్లి, బుచ్చి ఇస్కపాళెం.

> **నెల్లూరుజిల్లాలో ఆరుకొత్తతాలూకాలు**

వాగమాంబాపురం, రేబాల, వెల్లాయపాళెం కాకయకాగొల్లు, దామరమడుగు.

### పొదలకూరు

చిమన ఫిర్కా మొత్తానికి దాదు. ఇప్పుడు ఇందులో చిత్తలూరు ఫిర్కా, కలువాయి ఫిర్కా సైదూరు ఫిర్కా. పొదలకూరు ఫిర్కాలోని కనుపర్తి, నందివాయి, ఉత్తమగ్గాపల్లె, పొంగూరు, దాసగొల్ల, తోడేరు, మరుపూరు, పాలిచెరపాడు గ్రామాలు.

—కొరవ 8 పేజీలో

# మరొక మూడేళ్లలో ప్రపంచప్రళయంరానున్నదా?

1982 లో మహా భయంకరమైన, పరిశయ నచ్ఛశ్యమైన విపరీతాలు సంభవించనున్నవా? గ్రహాలన్నిటిలోకి పెద్దది. వెయ్యి భూగ్రహాలకు మించినది అయిన బృహస్పతి గ్రహ ప్రభావం మానవాళిని మసిచేయనున్నదా?

ఖగోళ శాస్త్రజ్ఞుల అంచనాల ప్రకారం 1982 లో అన్ని గ్రహాలూ సూర్యునికి ఒకవైపున కేంద్రీకృతమౌతాయట ఇటువంటి పరిస్థితి 179 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సంభవిస్తుందట దీని ప్రభావంవల్ల భూకంపాలు, తుఫాను ప్రభంజనాలు, ఊహించలేనంతటిస్థాయిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని కొందరు శాస్త్రజ్ఞులు జోస్యం చెప్తున్నారు ఇది బహుశా ఫిబ్రవరి నెలలోనే జరుగవచ్చునని వారి అంచనా.

ఇట్లా గ్రహాలన్నీ ఒకేవైపుకు చేరడంవల్ల వాటన్నిటి సంఘాకర్షణ శక్తి సూర్యునిఆయస్కాంత గుణాన్ని ఎక్కువచేసి ఊహించని ప్రళయాలు ఊటీకొడతాయని ఈశాస్త్రజ్ఞుల హెచ్చరిక. దీని ప్రభావం పసిఫిక్ మహాసముద్ర ప్రాంత దేశాలమీదే ఎక్కువగా వుంటుందని వారు స్థలనిర్ణయం కూడా చేసేశారు.

అదే జరిగితే రేడియో కమ్యూనికేషన్లు పూర్తిగా దెబ్బతింటాయట అయితే ఒకవేళ అటువంటి విపరీతమే సంభవిస్తే, దాని నివారణకు తీసుకోవలసిన చర్యలేమిటి? అసలు నివారణకు అవకాశం వుంటుందా? లేక ఒక మహా ప్రళయాన్ని నిస్సహాయంగా చూసే మౌన ప్రేక్షకులం కావలసివస్తుందా? ఇవన్నీ కాలం తేల్చాల్సిన విషయాలు.

> **సైన్సు సంగతులు**

### కంప్యూటర్లతో పంటల మదింపు

కంప్యూటర్లు క్రమంగా అన్ని రంగాలలోను స్థానం సంపాదించు కొంటున్నాయి. కేవలం ఒకటి రెట్టుకూడే యంత్రాలుగా

—కొరవ 11 పేజీలో

## శ్రద్ధాంజలి

శ్రీ పోలు బాబూరావు గారు

భౌతికంగా మమ్మల్ని వీడిపోయి ఆరు సంవత్సరాలైంది ఆ ప్రేమాస్పదునికిదే మా శ్రద్ధాంజలి.



—పి. కృష్ణారావు - అల్లుడు.

# నెల్లూరు ఎలక్షన్ విశేషాలు
విలేర్మకుడు

## మూడు నామినేషన్లు

లోక్‌సభ స్థానానికి ఈ రోజు దాకా మూడు నామినేషన్లు వేశారు. జనతా అభ్యర్థిగా శ్రీ ఇందూరుపల్లి రమణయ్య, మార్క్సిస్టు అభ్యర్థిగా శ్రీ టి పి దాసు రాజు మరొకరు శ్రీ దాసి వడసింహం అట - బహూశా స్వతంత్రుడైవుటాడు.

కామాక్షయ్య ఇంకా నామినేషన్ వెయ్య లేదు. సోమవారందాకా వ్యవధి వుందికదా.

ఒంగోలు స్థానానికికూడా ముగ్గురు వేశారు. వారు - కాంగ్రెస్ ఐ - శ్రీ పులి వెంకటరెడ్డి, జనతా శ్రీ ఆనం భక్తవత్సల రెడ్డి, ఇండిపెండెంట్ శ్రీ పెద్దపూరి వెంకటేశ్వర్లు.

## జస్టిస్ గంగాధరరావు

నెల్లూరీయుడైన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమంచర్ల గంగాధరరావు గారు 8 తేదీ వస్తున్నారు. 9 తేదీ [illegible] సమావేశం: తర్వాత 4 30 కు టౌనుహాల్లో 'అభ్యుదయ వేదిక' ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

## డాక్టర్ల సమ్మె

సివిల్ అసిస్టెంట్ సర్జన్లు 1 తేదీ నుంచి సమ్మె ప్రారంభించారు. జీతభత్యాల, [illegible] కోసం రాష్ట్రవ్యాపితంగా జరుగుతున్న సమ్మె ఇది. మన జిల్లాలో దాదాపు నందమంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లున్నారు; అందరూ సమ్మె చేస్తున్నారు.

జిల్లా హెడ్క్వార్టర్స్ అసుపత్రిలో సివిల్ సర్జన్లున్నారు. వారిలో నలుగురు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్లో వున్నారు: మిగిలిన ఇద్దరు - టి. ఎ., టి. బి. హాస్పిటల్ సూపరిన్‌టెండెంటు పేరుమాత్రం హాస్పిటల్కు [illegible].

ఈ సమ్మె వల్ల టౌన్లోనేకాదు, జిల్లా అంతటా ఏకకాలంగా ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మానుష్యంగా నిర్వహణంగా [illegible] నంచన్ములకేం కట్టిందిలేదు. [illegible] హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్లో ఎమర్జెన్సీ కేసుల్ని తప్ప ఓ.పీ. చూడటంలేదు. చేర్చుకోవటమూలేదు. ఇక్కడ ఆ సౌకర్యమైనా ఉంది, మిగిలిన చోట్ల అదీ లేదుగదా!

చెన్నారెడ్డిగారు విద్యరీత్యా డాక్టరు. మరి డాక్టర్ల సమస్యల్ని ఇన్నాళ్ళుగా నానవేస్తున్నారేమిటి?

## లాయర్ల బాయికాట్

హైదరాబాదు న్యాయవాది శ్రీ బి. సత్యనారాయణరెడ్డిమీద పోలీసుల దౌర్జన్యం చేసినందుకు నిరసనగా జిల్లాకోర్టు లాయర్లందరూ 4 తేదీ కోర్టులు బాయికాట్ చేశారు. లాయర్లలో ఇంతటి ఐక్యత కనబడ్డం విశేషమే!

## టెలిఫోన్లు... దుర్భరం!

టెలిఫోన్లు దుర్భరంగా ఉన్నాయి. దాసిరాసి మాట వినుగుకలగాల్సిందేకాని, ఆమాత్రం దాగుపడేట్టులేదు. ఫోను ఎత్తుకున్నప్పట్నుంచీ మొత్తుకోవ్వాలి. ఎంతసేపటికీ [illegible]. అడిగినా నంబరివ్వరు. ఇచ్చినా మధ్యలోనే డిస్‌కనెక్టయిపోతుంది. అప్పుడు మళ్ళీ 'సెంటర్ క్లిక్' అని రాగం తీస్తారు. డిస్‌కనెక్టయి పోయింది మహానుభావా అంటే, సమాధానం వుండదు. పైగా ఫోను తీసుకున్నప్పట్నుంచి ఏవో గుడగుడ శబ్దాలు, అప్పుడప్పుడు గొంతుతో చెప్పడం వగైరా [illegible]. ఎందుకొచ్చిన పీడరా ఇది అని వినుగుపిరక్తి కలగటాయి ఒక్కొక్కసారి.

టెలిఫోన్ శాఖ వారికి ఇంతా ఒక సమస్య ఏర్పడి తమ ఉద్యోగుల్ని ఎందుకు తెలియజేసుకుంటే నైనా మేలు జరుగుతుందోఏమో. ఆలోచించండి.

# ఇందిరాగాంధీ నెల్లూరు రాక

### 10 తేదీ కావలి, గూడూరులలోకూడా బహిరంగసభలు

కాంగ్రెస్ (ఐ) నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఈరోజు తిరుపతినుంచి రాష్ట్రంలో మరి గారి పర్యటన ప్రారంభించారు. ఐదురోజుల పాటు రాష్ట్రంలో విస్తృతంగా పర్యటిస్తారు. ఈ రాష్ట్ర ఎన్నికల ప్రచార సభల్లో ప్రసంగించబోతున్నారు. ఆ కార్యక్రమాన్ని పరిశీలిస్తే, ఆమె శక్తి, ఓపిక ఆశ్చర్యం కలిగిస్తాయి.

ఈ ఐదురోజుల పర్యటనలో దాదాపు చివరి మజిలీ నెల్లూరు జిల్లా. 10 తేదీ సాయంత్రం నెల్లూరు, కావలి, గూడూరు సభల్లో ప్రసంగించి కాళహస్తి వెళ్తారు.



10 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో బయలుదేరి 4 గంటల ప్రాంతంలో కావలి చేరుకుంటారు. 4-15 కు కావలిలో బహిరంగసభ.

అక్కడ్నుంచి 4.45 కు బయలుదేరి 6 గంటలకు నెల్లూరు చేరుతారు. నెల్లూరులో బహిరంగసభ దర్గామిట్టలో [illegible] ఉంటుంది.

నెల్లూరు తర్వాత గూడూరు. రాత్రి 7-30 ప్రాంతాల్లో చేర్తారు. అక్కడ బహిరంగసభ అనంతరం కాళహస్తి వెళ్తారు.

ఇదీ ఇందిరాగాంధీ కార్యక్రమం. ఆమెతో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, రెవెన్యూ మంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి, బహుశా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకూడా రావచ్చు.

## ఉషోదయం ఆపలేవు!

యువకవులలో వర్ధిష్ణు శ్రీ వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్ తొలి కవితా సంకలనం 'ఉషోదయం ఆపలేవు'ను 2 తేదీ జిల్లా గ్రంథాలయ భవనంలో శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి ఆవిష్కరించారు. సాహిత్యవాసన గల్గిన ఎస్. పి. శ్రీ పి. రాములు సభను అధ్యక్షించారు. అభ్యుదయ కవి మిత్రుడు శ్రీ నాగభైరవకోటేశ్వరరావు స్వాగతించారు.

ఈ సభలో విశేషం-సినీనటుడు శ్రీ రంగనాథ్ పాల్గొనడం. సాహిత్యసభల్లో సినీ జీవుల్ని ఇమడలేరు సినీ. రంగనాథ్ సినీ జీవేకాక, సాహిత్యకారుడుకూడా. మంచి భావావేశంతో గేయాలు రాశారు, అవికొన్ని సభలో చదివారుకూడా. సభలో శ్రీ మోపూరు వగైరాలు మాట్లాడారు.

'ఉషోదయం ఆపలేవు'తో రాజేశ్వరప్రసాద్ అధికారిక సాహితీ లోకంలో ప్రవేశిస్తున్నారు. ఆయన సాహితీ జైత్రయాత్రలో అవిరామిపురి కావాలని ఆశిద్దాం.

## ప్రమాదం-మరణం

ముత్తుకూరు రోడ్డులో వడ్డిపాలెం వద్ద 6 తేదీ రాత్రి మోటార్ సైకిల్ పై పోతున్న ఇద్దరు యువకుల్ని కరిపెలపాళెం బస్సు గుద్ది, నుగ్గునుగ్గు చేసేసింది. వారిలో [illegible] (25) అనే టాక్సీ డ్రయివరు ఈ రోజు హాస్పిటల్లో చనిపోయాడు. రెండో వ్యక్తి వెంకటాచలం బలమైన గాయాల్తో ఆస్పత్రిలో ఉన్నాడు.

## తిరుపతికి పెంచలయ్య

తిరుపతి నియోజకవర్గం ఇం.కాం. అభ్యర్థిగా, ఒంగోలు జిల్లా పౌర సంబంధశాఖాధికారి, అన్నిదిధాల అర్హుడైన శ్రీ పి. పెంచలయ్య నియమింపబడినారు.

## మరణాలు

ప్రముఖ రంగస్థలనటుడు శ్రీ సోమిశెట్టి నరసింహంగుప్త (62) 3 తేదీ మరణించారు. నరసింహంగుప్త దాదాపు ముప్పయ్యేళ్ళుగా పౌరాణిక నాటకాలు వేస్తూ రాష్ట్రమంతా పర్యటించారు. 'హరిశ్చంద్ర' నాటకంలో హరిశ్చంద్రుడి పాత్ర ఎన్నో వందలసార్లు ధరించి పేరుతో [illegible]

— 7 వ పేజీలో

కావాలనుకుంటేనే కలగాలి పిల్లలు కాదనుకుంటే కాకూడదు ముప్పు


ఎదురుచూడని గర్భధారణవల్ల మీరు జాగ్రత్తగా వేసుకున్న పథకాలు తారుమారు కావచ్చు. ఇలా అనేక మందికి జరిగింది. మీకో కూడా అలాంటి తప్పు జరగకూడదు.

గుర్తుంచుకోండి. చికిత్సకన్నా నివారణ మేలు.

అన్ని విషయాలు అదృష్టానికి వదలకండి.

నిరోధ్ వాడండి

పురుషులకు ఇది సామాన్యమైన, సులభమైన సాధనం. మీకు దగ్గరలో వున్న మందుల దుకాణాలు, కుటుంబ సంక్షేమ కేంద్రాలలో ఇది లభ్యమవుతుంది.




ఆనందమయ జీవితాన్ని కోరుకొంటున్న దంపతులకు సహాయపడే విశ్వసనీయమైన సాధనం.

davp-79/107

జ్యూస్ మిక్సర్లు కమ్ గ్రైండర్లు

సుమిత్ మిక్సర్లు
మెకామ్ మిక్సర్లు
విమ్మార్ మిక్సర్లు
మీనూ మిక్సర్లు
ఎలైట్ మిక్సర్లు

అథరైజ్డ్ డీలర్లు

బాబు ఎలక్ట్రానిక్స్.

కాపువీధి - నెల్లూరు

ఫోన్: 1212.

# ఉత్తరాది చిత్రసీమలో దక్షిణాది హేమమాలిని!

ఉత్తరాదిలో హేమమాలినికి ఒకప్పుడు విపరీతమైన మార్కెట్ వుండేది. ఇప్పుడు కాస్త డల్ అయినట్టు కన్పిస్తూంది. ఈ సమయంచూసి మరొక హేమమాలిని హిందీ రంగానికి వస్తున్నట్టు అప్పుడే ప్రచారాలు ప్రారంభమయ్యాయి. ఈ దక్షిణాది హేమమాలిని పేరు జయప్రద 'సిరిసిరిమువ్వ'లో మున్వలనాదంతో మూగమనసును తెరపై మెప్పించి రాజ్యమేలింది ఈ గ్లామర్ క్వీన్. ఇప్పుడు అదే 'సర్‌గమ్' (సిరిసిరిమువ్వ హిందీ) చిత్రంద్వారా ఉత్తరాది ఫిలిం మార్కెట్‌లో సంచలనాన్ని కల్గించింది. 'ఓ లడకీ బహుత్ సుందర్ హై' అని మగ గుంపు. "ఉనకీ ఫేస్ ఫారమెన్స్, ఫేస్ బ్యూటీ బహుత్ పసంద్ హై" అని ఆడ గుంపు ప్రశంసలు వలికి బ్రహ్మరథం పట్టే అదృష్టానికి నోచుకున్న జయప్రదను పొగడ్డమా? మానడమా? అనే సందేహం వస్తూంది.

ఇట్లా ఆనడంలో కొంతసత్యం లేక పోలేదు. అసలే హీరోయిన్ల కరువు ఎక్కువైపోతున్న ఈ తరుణంలో జయప్రదవంటి గ్లామర్ నటీమణులు టక్కున బొంబాయివంటి బడా గుదారాల్లోకి ఎగిరిపోతే మనసంగతి? ఈ విషయంలో జయప్రద ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. హిందీ చిత్రాలు ఒప్పుకోవద్దని మనం చెప్పకూడదు. ఒక వేళ చెప్పినా, తెల్గింపుదల్చు ఎక్కడ వస్తుందంటే ఎవరు వద్దంటారు, వదులుకుంటారు? ఏ భాషా చిత్రాల్ని ఒప్పుకున్నా మాతృభాషను మరువకుండా వుండాలి.

## నాయకులుగా పొట్టేలు - కుక్క

తమచిత్రాల్లో జంతువుల్ని పెట్టి సూపర్ హిట్స్ సృష్టించిన ఘనత స్వర్గీయ శాండో చిన్నప్పదేవర్‌కే దక్కింది. దేవర్ ఫిలింస్ తొలిచిత్రం "పొట్టేలు పున్నమ్మ" బాక్సాఫీస్‌ని బ్రద్దలుకొట్టింది. ద్వితీయ చిత్రం "అమ్మ ఎవరికైనా అమ్మ" మొదటిచిత్రమంత కలెక్షన్లు యిక పోవచ్చుగానీ, అది కూడా తక్కువ చేయదు.

తమ తృతీయ చిత్రానికి నవ౦బరు 19న తమ ఆఫీసులో పూజచేశారు. దేవర్ కుమారుడు దండాయుధపాణి, అల్లుడు త్యాగరాజన్, తమ్ముడు మారియప్పన్. ఈ చిత్రంలో పొట్టేలు - కుక్క ప్రధాన పాత్రలను వహిస్తాయని; రంగారావు, రతి, సత్యనారాయణ, మోహన్‌బాబు, అల్లురామలింగయ్య, రమాప్రభ ముఖ్య పాత్రలను పోషిస్తారని త్యాగరాజన్ చెప్పారు.

జనవరి, ఫిబ్రవరి, మార్చి మాసాల్లో షూటింగ్ జరపదలచినట్లు, మేలో విడుదల చేయ నిశ్చయించినట్లు నిర్మాతలందరూ చెప్పారు. 'అమ్మ ఎవరికైనా అమ్మ' చిత్రానికి సర్టిఫికెట్ నెగెటివ్ రైట్స్ పొందిన రాజలక్ష్మి అయ్యంగార్‌గారే ఈ చిత్రానికీ ప్రపంచ నెగెటివ్ హక్కులను పూజరోజే అగ్రిమెంటు చేసుకున్నారు.

## హాసన్ బ్రదర్స్ తొలిప్రయత్నం

కమలహాసన్, చారుహాసన్ - ఈ ఇద్దర్నీ హాసన్ బ్రదర్స్ అంటుంటారు. ఈ బ్రదర్స్‌కు ఒక చక్కటి ఆలోచన వచ్చింది తెలుగు, తమిళ భాషల్లో ఒకే సారి చిత్రాన్ని నిర్మించాలనుకున్నారు. నవంబరు 30న రికార్డింగు ముహూర్తం కూడా జరిపారు. కమల్‌హాసన్ ముఖ్య పాత్రను పోషించే ఈ చిత్రంపేరు అమావాస్య చంద్రుడు. ఈ చిత్రానికి సంగీతం శ్రీనివాసరావు దర్శకుడు.

## ఆగస్టు వరకు "రతి" ఫుల్

తమిళంలో భారతీరాజా ద్వారా పరి

> ## మా మద్రాసు సినీవిలేఖరి
> ## విజయం

చయం చేయబడ్డ పంజాబీ యువతి రతి మొట్టమొదటి తెలుగుచిత్రం 'అందాలరాశి' ఆ చిత్రం విడుదలకాకుండానే "రతి"కి బోలెడన్ని తెలుగు చిత్రాలు వచ్చాయి. చేపాన్నులా, దేమంతిపువ్వు వాయ 'రతి'కి దేవుడిచ్చినవరాలు అవే ఆమె కాల్‌షీట్స్ డిమాండుకు కారణాలు. ఇటీవల ఒక నిర్మాత "రతి" కాల్స్‌కోసం ప్రయత్నిస్తే ఆగస్టు వరకు ఫుల్ కావలిస్తే కాల్‌షీట్ డైరీచూడండి అంటూ డైరీ చూపి దాదు అమెతండ్రి అగ్నిహోత్రి శ్రీదేవిలాగా "వినా హోరేళ్ళ వయసు" "పే బగాను" విజయవంతం అయ్యాక చిత్రాలు వచ్చాయి గానీ రతికి మొదటిచిత్రం రిలీజు కాకుండానే ఎంత డిమాండు వచ్చింది! మొత్తానికి మహర్దశకులాడు ఆ పంజాబీపిల్ల.

## "చిచ్చర పిడుగు"

'అగ్గిపిడుగు'గా ఎన్. టి. ఆర్. ను, 'ఉక్కుపిడుగు'గా కాంతారావును చూశాం. ఆ చిత్రాలు బాగా ఆడాయికూడా ఇప్పుడు 'చిచ్చరపిడుగు'గా గిరిబాబును చూడబోతున్నాము మాధవీ చిత్ర పతాకం క్రింద యర్ర శ్రీదేవి నిర్మించే ఈ చిత్రానికి యువ దు యన్. రామచంద్రరావు తొలిసారిగా దర్శకత్వం వహిస్తున్నారు.

## కొత్తపేట రౌడీ

దాసరి నారాయణరావు 'రంగూన్‌రౌడీ' మాస్‌ను విపరీతంగా ఆకర్షించింది. అచిత్రం కనీసం 50 లక్షలు చేస్తుందని అంటినా

-కొరవ 11 పేజీలో

## దాసరి చేసిన మంచి ప్రయోగం

"నీ శత్రువును ప్రేమించమా
నా శత్రువు చెప్పగా విని
అశిరాలా పాడింపాను
నన్ను నేనే ప్రేమించాను"

అందరు శత్రువులకన్నా అంతః శత్రువే ప్రమాదకారి. ఎవరోకాదు. వీరోని బల హీనతలే వీరు అంతఃశత్రువులు బల హీనతలను జయించిన వారికి శత్రుశేషం మిగలదు వాటికిదాసులైనవారికి అంతటా శత్రువులే!

బలహీనతకి మరోపేరు. వ్యసనం వ్యసనానికి దాసులైనవారు తాలొక్కరేకాగా వెలకు చుట్టూ ఉన్నవారిని కూడా చెడుదారిన పడవేస్తారు

మరీ పిల్లల మీద వీరి ముద్ర అపరిమితం పిల్లలు మైనపు ముద్దలు. మలచుకొనే వారి వ్యక్తిత్వానికి అనుగుణంగా రూపుదిద్దుకోవడం వారి నైజం పుష్య వ్యసనానికి బానిసైతే, పిల్లలూ నిన్నను కరిస్తారు అందుకు వారిని తప్పు పట్టడం అవివేకం. వీరో మార్పు వచ్చే వాటూ మారుదాము చెడిపోకుండానికి త్రిప్పినా పెద్దలే చేయాలి అది వారి చేతిలో పని

ప్రయోగాలకి దాసరి నారాయణరావు పెట్టింది పేరు. అయితే ప్రయోగాలు చేసి ప్రయోగాలకు కూడా అతడే ప్రసిద్ధి. వు

# నీడ

వన్నా, కాదన్నా ఇదినిజం. అయితేఈసారి మాత్రం మంచి ప్రయోగమే చేశాడు. చిత్తశుద్ధితో మనఃపూర్తిగా పనిచేశాడు. నీడ.

ఇందులో పాత్రలు మూడు, ప గురూ అప్పుడప్పుడే జీవితంలోకి అడుగుపెడ్తున్న యువకులు. మూడు భిన్న పరిసరాలలో పెరుగుతున్న పిల్లలు.

> ## ప్రసాద్

రాంబాబు తండ్రి వ్యసనాల పట్ల చాటుమాటుచే శృంగారం, పక్కిక్కున సాగే మద్యపానం అతడి లక్షణాలు. రాంబాబు చూసే సినిమాలో చపలదాసు శృంగారం అతడు వెళ్ళేదారిలో దారమ్మనిసిగానే అంగడిబొమ్మలు ఈ వ్యసనపంకంలో అతను చిక్కుపోతాడు దానినుంచి విముక్తి లేక నచ్చిపోతాడు

రాంబాబు పక్కింటి పంతులమ్మాయి ఒక నీకుంటుపు చేసిలో నెగడు, పొగడు తిమ్మే వయస్సు మనస్సును దహించి వేసేకోరికలు ఆమెను మిగిలిస్తే తన వేలినచ్చిన్నమో ఆమె సంఘీక కల్పించిన ప్రతి మగవాన్ని వేసుకొంటుంది సదా

—కొరవ 11 వ పేజీలో


## కొత్తది నల్లది శక్తిగలది సూపర్

అమోఘమైన టాప్-సీల్ వాడని శక్తికి రుజువు.




20% అధిక శక్తి

అయినప్పటికీ, మార్కెట్లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో సూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం. ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. హి ఫెడ్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టి బ్యాండ్ ట్రాన్సిస్టర్ కొరకు.

కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ

National సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది. నిర్మాత, ఇండో నేషనల్.

